అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

సంపుటి - 2 సంచిక -83 మంగళవారం 3 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన


WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103




## తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు

### తెలంగాణ అవతరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ



హైదరాబాద్, జూన్2(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచం లోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్య మైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్ల డించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు.



## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

- వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు
- అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ



న్యూఢిల్లీ, జూన్2(జర్నలిస్ట్ వార్త): అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు- అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు ముందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా


మిగతాది 2లో...


## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

### - 11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్

హైదరాబాద్, జూన్2(జర్నలిస్ట్ వార్త): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్న ట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వ రం కమిషన్ అంగీకరించింది.



## స్కూళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

- 12 నుంచి 41వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో అమలు
- మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



విజయవాడ జూన్2(జర్నలిస్ట్ వార్త): పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికా హార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింద'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. జూన్ 12వ తేదీ నుంచి రాష్ట్రంలోని 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్ కు మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ఏ రైతు అయితే ఈ బియ్యం పండించారో... ఆయన చేతుల మీదుగానే పాఠశాలు, సంక్షేమ హాస్టల్స్ కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాట్లు- చేస్తున్నట్లు- తెలిపారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు.



## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

- ఢిల్లీ జోన్ రజిత్ గుప్తాకు దేశంలో మొదటి ర్యాంక్
- రజిత్‌కు 360కి 332 మార్కులు
- అమ్మాయిల్లో ఖరగ్‌పూర్ జోన్ దేవదత్తా మాఝీకి 16వ ర్యాంక్
- పరీక్షకు హాజరైన 1,80,422 మందిలో 54,378 మంది క్వాలిఫై
- మే 18న రెండు పేపర్లలో పరీక్ష నిర్వహణ

హైదరాబాద్, జూన్2(జర్నలిస్ట్ వార్త): దేశంలోని ప్రఖ్యాత ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లలో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాలు ఈరోజు, జూన్ 2, 2025న విడుదలయ్యాయి. ఈ ఏడాది పరీక్షల నిర్వహణ బాధ్యతను ఐఐటీ కాన్పూర్ చేపట్టింది. దేశవ్యాప్తంగా అత్యంత పోటీ ఉండే ఈ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు లక్షల మంది విద్యార్థులు పోటీ పడ్డారు.ఈ ఏడాది మే 18న రెండు పేపర్లలో జరిగిన ఈ పరీక్షకు మొత్తం 1,80,422 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 54,378 మంది అభ్యర్థులు


మిగతాది 2లో...


## ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి




## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

### భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

/జనగామ, జూన్2(జర్నలిస్ట్ వార్త): ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నా మన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## ఇక్కడి అనుభవాలు గుర్తుండిపోతాయి!

- మిస్ వరల్డ్ విజేతలకు రాజ్‌భవన్‌లో తేనీటి విందు
- హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ లో నిర్వహించిన మిస్ వరల్డ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ రాజ్‌భవన్‌లో తేనీటి విందు ఇచ్చారు. థాయిలాండ్‌కు చెందిన మిస్ వరల్డ్-72 విజేత ఓపల్ సుచాతా చుయాంగ్‌శ్రీ, మొదటి రన్నరప్ హాస్సెట్ దేరెజే(ఇథియోపియా), రెండో రన్నరప్ మజ క్లాజ్డా(పోలాండ్), మూడో రన్నరప్ ఆరెల్ల జో అచ్ఛిమ్(మార్టినిక్) పాల్గొన్నారు. వీరిని గవర్నర్, సీఎంలు సన్మానించారు. గవర్నర్ మాట్లాడుతూ పోటీల సందర్భంగా ఇక్కడ జరిగిన అనుభవాలు గుర్తుండిపోతాయని అందగత్తెలను ఉద్దేశించి అన్నారు. కాగా, అంతకుముందు రాజ్‌భవన్‌లో ఆకులతో గిరిజనులు రూపొందించిన స్వాగత వేదిక వద్ద మిస్ వరల్డ్ విజేతలు ఫొటోలు దిగారు. రాజ్‌భవన్ తేనేటి విందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మం త్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయి విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగింద న్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

అర్హత సాధించినట్లు ఐఐటీ కాన్పూర్ ప్రకటించింది. ఐఐటీ ఢిల్లీ జోన్‌కు చెందిన రజిత్ గుప్తా కామన్ ర్యాంక్ లిస్ట్ (సీఆర్ఎల్)లో మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. రజిత్ మొత్తం 360 మార్కులకు గాను 332 మార్కులు సాధించి సత్తా చాటారు.అమ్మాయిల విభాగంలో ఐఐటీ ఖరగ్‌పూర్ జోన్‌కు చెందిన దేవదత్తా మాఝీ ప్రథమ స్థానంలో నిలిచారు. ఆమె 312 మార్కులతో సీఆర్ఎల్‌లో 16వ ర్యాంకును దక్కించుకున్నారు. వీరితో పాటు వివిధ కేటగిరీలలో కూడా టాపర్లు తమ ప్రతిభను కనబరిచారు.

-రజిత్ గుప్తా %-% 332 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)
-సాక్షమ్ జిందాల్ %-% 332 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)
-మాజిద్ ముజాహిద్ హుస్సేన్ %-% 330 మార్కులు (ఐఐటీ బాంబే జోన్)
-పార్థ్ మందార్ వార్తక్ %-% 327 మార్కులు (ఐఐటీ బాంబే జోన్)
- ఉజ్వల్ కేసరి %-% 324 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)
-అక్షత్ కుమార్ చౌరాసియా %-% 321 మార్కులు (ఐఐటీ కాన్పూర్ జోన్)
- సాహిల్ ముఖేష్ దేవ్ %-% 321 మార్కులు (ఐఐటీ బాంబే జోన్)
- దేవేష్ పంకజ్ భయ్యా %-% 319 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)

వివిధ ఐఐటీ జోన్ల నుంచి టాప్ 500 ర్యాంకుల్లో నిలిచిన అభ్యర్థుల వివరాలు కూడా విడుదలయ్యాయి. ఇవి ఆయా ప్రాంతాల్లోని విద్యా ప్రమాణాలు, పోటీ తీవ్రతను సూచిస్తున్నాయి. అలాగే, ప్రతి ఐఐటీ జోన్ నుంచి అత్యధిక ర్యాంకులు సాధించిన మహిళా అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేశారు. ఇది ఇంజనీరింగ్ రంగంలో మహిళల పెరుగుతున్న ప్రాతినిధ్యాన్ని, ప్రతిభను తెలియజేస్తోంది.సబ్జెక్టుల వారీగా, మొత్తం మీద నిర్దేశిత కనీస కటాఫ్ మార్కులు సాధించిన అభ్యర్థులను మాత్రమే ర్యాంకుల జాబితాలో చేర్చినట్లు అధికారులు తెలిపారు. వివిధ కేటగిరీలకు సంబంధించిన కనీస కటాఫ్ మార్కుల వివరాలను కూడా విడుదల చేశారు.

## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది.ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు- తెలుస్తోంది.హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామా లను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో అన్ని మండలాల్లో -ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికా సం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చా యన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొ ద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ది జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయా లు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబో యే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## సస్పెండ్ చేస్తే.. అందరి జాతకాలు బయటపెడ్తా..

### - బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి ఎమ్మెల్యే రాజాసింగ్ వార్నింగ్



**హైదరాబాద్, జూన్2(జర్నలిస్ట్ వార్త):** తనను సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానని బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాష్ట్ర నాయకత్వానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం సంచలనంగా మారింది. ఈ మేరకు సోమవారం రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. తనకు పార్టీ నోటీసులు ఇవ్వాలని యోచిస్తున్నట్టు ప్రచారం సాగుతున్నదని.. నోటీసులు కాదు.. కావాలంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు.ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగిందనేది ప్రజల ముందుంచి తాను బయటకు వెళ్తానని.. సొంత పార్టీ నేతలను ఆయన హెచ్చరించారు. బీజేపీలో రాష్ట్ర నాయకత్వం వర్సెస్ రాజాసింగ్ వివాదం మరింత ముదురుతున్న వేళ.. ఆయన తాజా ప్రకటన కాషాయపార్టీలో మరోసారి కలకలం రేపింది.

# ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి

**హైదరాబాద్, జూన్2(జర్నలిస్ట్ వార్త):** అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తాన న్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావుపాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు- బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం



తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్ధలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి-బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి-బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వ హించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.

# స్కూళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

(మొదటి పేజీ తరువాయి)

. జూన్ 12వ తేదీ నుంచి రాష్ట్రంలోని 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్ కు మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ఏ రైతు అయితే ఈ బియ్యం పండించారో... ఆయన చేతుల మీదుగానే పాఠశాలు, సంక్షేమ హాస్టల్స్ కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాట్లు- చేస్తున్నట్లు- తెలిపారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేనిదే రాష్ట్రం లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం ప్రభుత్వంగా తమ బాధ్యతని తెలిపారు. మూడు పార్టీల కలయికతో బలంగా ఉన్న మార్కెట్ యార్డ్ కమిటీని ఏర్పాటు- చేయడం జరిగిందని, భవిష్యత్తులో వీరంతా కలసి, యార్డును మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మండలం కొడాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా తోట కనకదుర్గ రాజశేఖర్, వైస్ ఛైర్మన్ గా అత్తలూరి గోపిచంద్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారకార్యక్రమం సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గౌరవ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 'అకాల వర్షాలు, వరస ప్రకృతి విపత్తులతో ఈ ప్రాంత రైతాంగం ఎంతలా నష్టపోయిందో కళ్లారా చూశాం. రోడ్లపై ధాన్యాన్ని రాశులుగా పోసి కన్నీరు కార్చిన సందర్భాలు కోకొల్లలు. అన్నదాతల్లో ధైర్యం నింపడానికి ఆ రోజు పవన్ కళ్యాణ్ ఈ ప్రాంతాల్లో పర్యటించారు. తక్షణ నష్టపరిహారం రైతులకు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినా వైసీపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరించారు. వైసీపీ ప్రభుత్వం రైతులను ఎంతలా వేధించింది అంటే... వారికి అనుకూలమైన మిల్లులకే ధాన్యం అమ్మాలని రైతులపై ఒత్తిడి తీసుకొచ్చారు. వందల కిలో మీటర్లు దూరంలో ఉన్నా అక్కడికే వెళ్లి ఇవ్వాలని ఇబ్బందిపెట్టేవారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి నెలలు, సంవత్సరాల తరబడి డబ్బులు చెల్లించేవారు కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం సంక్షేమం పేరిట గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసింది. దాదాపు రూ.10 లక్షల కోట్లు- అప్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రూ.1674 కోట్లు- బకాయిలు పెట్టి వెళ్లిపోయారు. ఒక్క కృష్ణా జిల్లాలోనే దాదాపు 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. మిగిలిన ధాన్యాన్ని కోనసీమ, ఏలూరు నుంచి ఓపెన్ మార్కెట్ ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకున్నాం. రైస్ మిల్లులకు రూ. 470 కోట్లు- బకాయిలు పెడితే ... కూటమి ప్రభుత్వం దూ. 360 కోట్లు- చెల్లించి ధాన్యం కొనుగోలు పక్రియలో వారిని భాగస్వాములు చేశాం. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతుందని రైతాంగం ఆందోళన చెందుతుంటే 5 కోట్ల 13 లక్షల గోతాలు ఇచ్చి రైతులను ఆదుకున్నాం. రైతులు ఏ మిల్లుకు అమ్ముకోవాలంటే ఆ మిల్లుకు అమ్ముకునేలా వెసులుబాటు- కల్పించాం. వాట్సాప్ ద్వారా ధాన్యాన్ని అమ్ముకునేలా సాంకేతిక ను తీసుకొచ్చాం. రైతుల కోసం తీసుకొస్తాం. ఇంటింటికీ రేషన్ పేరిట వైసీపీ ప్రభుత్వం రూ.1650 కోట్లతో 9360 ఎం.డి.యూ. వాహనాలు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. ఈ వాహనాల వల్ల వినియోగదారులకు ఎటు-వంటి ప్రయోజనం కలుగలేదు. ఎం.డి.యూ. వాహనాలు ఎప్పుడు ఎక్కడికి వస్తాయో ఎవరికీ సరైనా సమాచారం ఉండేది కాదు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో1.46 కోట్ల కుటు-ంబాలకు 29,761 రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీకి చర్యలు తీసుకున్నాం. ప్రతి నెలా 1 నుంచి 15 తేదీలోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయి. ఆదివారాల్లోనూ సరుకు లు పంపిణీ చేస్తాం. ఆ సమయంలో ఎప్పుడైనా లబ్ధిదారులు రేషన్ తీసుకునే వీలుంటు-ంది. గతంలో వలే వాహనం కోసం పనులు మానుకుని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదు. వీలున్న సమయంలో రేషన్ దుకాణాల దగ్గరకు వెళ్లి సరకులు తెచ్చుకోవచ్చు. దివ్యాంగులకు, 65 ఏళ్ల నిండిన వృద్ధులకు ప్రతి నెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందిచేలా చర్యలు తీసుకున్నాం.కూటమి విజయానికి ఏడాది పూర్తవుతున్న తరుణంలో ఈ నెల 4వ తేదీన జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నాం. సుపరిపాలనకు ఏడాది పేరుతో ఉదయం మహిళలు రంగవల్లులు వేసి కూటమి విజయాన్ని పండగలా చేసుకుంటారు. పీడ విరగడై ఏడాది పేరుతో యువత సాయంత్రం దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చి పండగ చేసుకుంటారని అన్నారు.

# తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు- మహిళా శక్తి క్యాంటీ-న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు-న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ-లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన

## - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- -9 వేల 326 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- -భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- -పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా
- -ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ
- -ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- -మా పాప - మా ఇంటి మణి దీపం కార్య క్రమంపై జిల్లా కలెక్టర్ కు అభినందన
- -రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గోన్న డిప్యూటీ సీఎం





ఖమ్మం/జూన్2(జర్నలిస్ట్ వార్త):
పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసి తన సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరి పాలన లక్ష్యాలుగా తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ పాలసీ రూపొందించా మన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసిందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసి, గ్రూప్ పరీక్షలు విజయ వంతంగా నిర్వహించామని, నిరుద్యోగ యువతకు భవిష్యత్తుపై ఆశలను కల్పిస్తూ ఏడాది కాలంలోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణహిత ఇంధనాన్ని అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను రూపొందించిందని, ఇందులో భాగంగా 2030 నాటికి 20 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందనీ, దీని ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 167 కోట్ల 89 లక్షల రూపాయలు ఆదా అయ్యాయని అన్నారు. నానాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదనీ, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 42 వేల 146 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సీడిపై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 26 కోట్ల 30 లక్షల రూపాయలు సబ్సీడీ సొమ్ము జమ చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తున్న దని, జిల్లాలో 130 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ చెల్లించి 2 లక్షల 43 వేల 647 కుటుంబాలు లబ్ది పొందినట్లు తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 9 వేల 326 మంది లబ్దిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా మార్ట్, క్యాంటీన్, 64 స్త్రీ టీ షాపులు ఏర్పాటు చేశామని, 379 లక్షల 43 వేల రూపాయలతో 613 క్యాటిల్ షెడ్లు, 57 లక్షల 13 వేల రూపాయలతో 28 పౌల్ట్రీ షెడ్లు పూర్తి చేశామని అన్నారు. మధిర నియోజకవర్గంలో మహిళల ఆర్థిక సాధికారతను పెంచేందుకు ఇందిరామహిళా డెయిరీ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. ఇందులో భాగంగా 21 వేల మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు రెండు పాడి గేదెలను ఇచ్చి, వారి నుండి పాలు సేకరించి, డెయిరీ ద్వారా ఆ పాలను విక్రయించడం జరుగు తుందని, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా వచ్చే లాభాలు కూడా సంఘ సభ్యులకు జమ చేస్తామని అన్నారు. రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖమ్మం జిల్లాలో లక్షా 31 వేల 760 మంది రైతులకు సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు మొత్తం 912 కోట్ల 10 లక్షల రూపాయల రుణ మాఫీ చేసామని అన్నారు. పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి ఖమ్మం జిల్లాలో 2 లక్షల 89 వేల 31 మంది రైతుల ఖాతాలో 259 కోట్ల 74 లక్షల రూపాయలను రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన 28 వేల 407 ఎకరాలకు పది వేల రూపాయల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో 32 వేల 102 మంది రైతుల వద్ద నుండి 21 లక్షల 66 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి, 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తున్నదని, జిల్లాలో 47 వేల 494 మంది రైతులకు 136 కోట్ల 33 లక్షల రూపాయల బోనస్ అందించామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న 2118 మంది రైతులకు 21 కోట్ల సబ్సిడీతో 7801 ఎకరాలలో డ్రిప్ సౌకర్యం కల్పించామని అన్నారు. ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో 229 కోట్లతో చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు తుది దశలో ఉన్నాయని, వైరా పట్టణంలో దాదాపు 28 కోట్లు, మధిర పట్టణంలో 17 కోట్లతో త్రాగునీటి పనులు చేపట్టామని, మధిర పట్టణంలో 128 కోట్ల అంచనాతో చేపట్టిన భూగర్భ త్రాగునీటి సరఫరా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి 163 కొత్త వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామని, జిల్లాలో 25 వేల 230 మంది రోగులకు 61 కోట్ల 86 లక్షల రూపాయల విలువ గల శస్త్ర చికిత్స లను ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఉచితంగా నిర్వహించామని, 130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవనాల నిర్మాణం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో మొత్తం 2 వేల 272 ప్రసవాలు విజయ వంతంగా నిర్వహించామని, 23 కోట్ల నిధులతో 50 పడకల ఐసియు వార్డ్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాదనీ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 21 కోట్ల 51 లక్షలు ఖర్చు చేసి 955 పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. వుయ్ కెన్ లెర్న్ అనే వినూత్న కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆంగ్లం పెంపుకు కృషి చేశామని, గత సంవత్సరం 34 ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రాబోయే సంవత్సరంలో అన్ని ప్రభుత్వం స్కూళ్లలో చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర ప్రాంతంలో 4 కోట్ల రూపాయలతో, సిరిపురంలో 5 కోట్ల రూపాయలతో, కూసుమంచి మండలంలో 5 కోట్ల 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన భవన నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం సమీకృత రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలం లక్ష్మీపురంలో, ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథ పాలెంలో, పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్మెంట్ క్రింద ప్రస్తుతం సంవత్సరం జిల్లాలోని 8 వేల 280 మంది ఎస్సీ విద్యార్థులకు 20 కోట్ల రూపాయలు, 17 వేల 177 మంది బీసీ, ఈబీసీ విద్యార్థులకు 52 కోట్ల 18 లక్షలకు పైగా నిధులను విడుదల చేశామని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకంలి క్రింద 12 వేల 600 కోట్ల రూపాయల ఖర్చుతో 6 లక్షల 3 వేల ఎకరాల్లో 2 లక్షల మంది గిరిజన రైతులకు చెందిన భూముల్లో బోర్, సౌర పలకలు అమర్చడం, డ్రిప్ ఇరిగేషన్ ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మోడల్ సోలార్ విలేజెస్లి కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలోని బోనకల్ గ్రామాన్ని సౌర మోడల్ గ్రామాలుగా రూపొందిస్తామని, ప్రధానమంత్రి కుసుమ్ ఏ పథకంలో భాగంగా రాష్ట్రంలో 1500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సౌర ప్లాంట్లను రైతులకు చెందిన భూముల్లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గత యాసంగి పంట ఎండిపోకుండా సీతారామ ప్రాజెక్టు లు ప్రజా ప్రభుత్వం 100 కోట్ల రూపాయలతో నిర్మించిన రాజీవ్ కెనాల్ ను వినియోగించి లక్షా 25 వేల ఎకరాలను స్థిరీకరణ చేశామని, సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్, సత్తుపల్లి యాతాలకుంట ట్రంక్ కెనాల్ పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. రఘునాధపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించి రికార్డు సమయంలో పూర్తి చేసి, చెరువులను నింపి ఆయకట్టు స్థిరీకరణ సాధించామని అన్నారు. మున్నేరు నది నుండి పాలేర్ లింక్ కెనాల్ వరకు 102 కోట్ల 92 లక్షల అంచనా వ్యయంతో లింక్ కెనాల్ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుండి కాపాడడానికి మున్నేరు నది కిరువైపులా ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి 525 కోట్ల 36 లక్షలతో చేపట్టగా, పనులు వేగంగా జరుపుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. ఉగాది పర్వదినం నుండి ఖమ్మం జిల్లాలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న 3 లక్షల 84 వేల 734 కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున నెలకు 66 లక్షల 64 వేల 572 కిలోల సన్న బియ్యాన్ని 748 చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. భూ వివాదాలకు తావు లేకుండా, భూ యాజమాన్య హక్కులు పూర్తిగా పరి రక్షించడానికి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక సంస్కరణగా భూ భారతి చట్టాన్ని ఏప్రిల్ 14, 2025న ప్రవేశ పెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి 3 వేల 224 దరఖాస్తులను స్వీకరించి, ప్రత్యేక టీముల ద్వారా ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హత కలిగిన దరఖాస్తుదారులందరి సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలాన్ని రెండవ పైలట్ మండలంగా ఎంపిక చేసి, రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, జూన్ 3 అంటే రేపటి నుండి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతులందరి సమస్యలు పరిష్కరించుటకు ఆదేశాలు జారీ చేసామని తెలిపారు. అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన కలగాలని, జిల్లా కలెక్టర్ “మా పాప- మా ఇంటి మణిదీపం” అనే కార్యక్రమం చేపట్టి ఆడపిల్ల పుట్టిన ఇంటికి కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు వెళ్లి, వారికి శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లు పండ్లు ఇచ్చి, వారిని సన్మానించి, ఆడపిల్ల ఔన్నత్యం తెలుపుతూ మంచి సందేశం ఇవ్వడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో మంచి స్పందన రావడంతో పాటు, అమ్మాయిని అబ్బాయి లతో సమానంగా పెంచాలనే భావన ప్రతి తల్లిదండ్రుల్లో కలుగుతుందని, మంచి కార్యక్రమం చేపట్టిన జిల్లా కలెక్టర్ ని డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా అభినందించారు. కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల క్రింద ఆడపిల్ల వివాహాల నిమిత్తం ప్రభుత్వం గత సంవత్సరంలో 5 వేల 72 మంది లబ్ధిదారులకు 50 కోట్ల 77 లక్షల 88 వేల 352 రూపాయలు పంపిణీ చేసిందని అన్నారు.

కోదాడ-ఖమ్మం నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం 1583 కోట్లతో పూర్తి చేసుకున్నామని, ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు నాలుగు ప్యాకేజీల్లో 2925 కోట్లతో పనులు 90 శాతానికి పైగా పూర్తయినట్లు తెలిపారు. ఖమ్మం పట్టణ ముఖ ద్వారమున ఉన్న మున్నేరు నదిపై 180 కోట్లతో తీగల వంతెన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

జిల్లాలోనీ ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, ఇతర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు.

దేశ భక్తి గేయాలపై చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల ద్వారా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల, గృహ నిర్మాణం, రవాణ, అటవీ శాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వ్యవసాయ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, అటవీ, విద్యుత్, మైనార్టీ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు,నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డి.ఆర్.ఓ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ. నరసింహా రావు, సంబంధిత అధికారులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాల సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు



## ఆరోగ్యంగా ఉండాలంటే యోగ డైట్ తప్పని సరి



**రాయపర్తి/జూన్2(జర్నలిస్ట్ వార్త):** ఆరోగ్యంగా ఉండాలంటే యోగ డైట్ తప్పని సరి అని ఆయుర్వేద డాక్టర్లు ఉషారాణి,రవీందర్ అన్నారు. యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో యోగ డైట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకుకూరలు,పండ్లు, పాలు తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని అన్నారు. యోగ డైట్ శరీరంలోని హాని కర పదార్థాలు బయటకు పంపుతాయని అన్నారు. శరీర బరువును నియంత్రించడానికి యోగ డైట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వినోద్ కుమార్,కల్పన,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సోమదేవరపల్లిలో రెవెన్యూ సదస్సులు

### -తాసిల్దార్ సదానందం



**ధర్మసాగర్/జూన్2(జర్నలిస్ట్ వార్త):** భూభారతి అమల్లోకి వచ్చిన సందర్భంగా నేడు బుధవారం అనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని సోమదేవరపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు జరుగుతుందని ధర్మసాగర్ మండల తాసిల్దార్ సదానందం సోమవారం తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం సాదా బైనామ చేసుకొని వారు ఇతర అన్ని అర్యతలు ఉన్నవారు అప్లికేషన్లు పెట్టుకోవచ్చని భూ సమస్యలి ఏమి ఉన్న రెవెన్యూ సదస్సులో అప్లికేషన్ పెట్టుకోవాలని రైతులను కోరారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు

## జూన్ 3 నుంచి 11 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు

### భూమి సమస్యలపరిష్కారానికి దరఖాస్థులు చేసుకోవాలి-తహసీల్దార్ కోమి



**వేలేరు/జూన్2(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మ కంగా ప్రవేశపెట్టిన భూభారతి కార్యక్రమంలో భాగంగా భూమికి సంబంధించిన సమస్యల పరిష్కా రానికి ఈనెల 3 వ తేదీ నుండి మండలంలో 7 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని వేలేరు మండల తహసీల్దార్ హెచ్ కోమి తెలిపారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రకారం జూన్ 3 నుంచి 11 వరకు మండల పరిధిలోని పలు గ్రామాల్లో రెవెన్యూ సద స్సులు నిర్వహించనున్నామని జూన్ 3 న,గుండ్లసాగర్ గ్రామ పంచాయితీలో, 4న మల్లికుదుర్ల గ్రామ పంచాయితీలో, 5 న సోడషపల్లి, ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో 6న పీచర జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 9 న కన్నారం, ఎంపీపీఎస్ పాఠశాలలో 10 ఎర్రబెల్లి, ఎంపీపీఎస్ పాఠశాలలో 11 న వేలేరు రైతు వేదికలో నిర్వహించడం జరుగుతోందని తెలిపారు ఈసదస్సుల్లో మండలంలోని రైతుల నుండి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించబడతాయని చెప్పారు. పట్టాదారు పేరు సవరణ, భూమి స్వభావం మార్పు, సాద బై నామాల్లో భూములు కొనుగోలు చేసినట్లు రికార్డులు, వారసత్వ హక్కుతో పట్ల మార్పిడి వంటి భూమికి సంబంధిత దరఖాస్తులు ఈ సందర్భంగా ఇవ్వవచ్చని తెలిపారు. రైతులు తమ సమస్యలను సంబంధిత రెవెన్యూ అధి కారుల దృష్టికి తీసుకెళ్లవచ్చని సూచించారు.

# అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శం మన ప్రజా ప్రభుత్వం

**- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకోవాలి..**

**- రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య**





**భూపాలపల్లి/జూన్ 2(జర్నలిస్ట్ వార్త):** అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శం మన ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకోవాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య అన్నారు.
సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ముఖ్య అతిథి రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య పాల్గొన్నారు. ముందుగా జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం పెట్టి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భూపాలపల్లి కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ముఖ్య అతిథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై ముఖ్య అతిథి మాట్లాడుతూ శుభకార్యం తలపెట్టేటప్పుడు దేవుడిని తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం అన్నారు. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవమన్నారు. జై తెలంగాణ.. ఇది నినాదం కాదని యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస అంతేకాదు.. అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు.. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం, అజరామరం.. వారి త్యాగం, వారి త్యాగ స్ఫూర్తి నిరుపమానం అన్నారు. జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారు. నావల్లనైనా తెలంగాణ రాష్ట్రం రావాలి అని విద్యార్థి శ్రీకాంతాచారి, పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డిలాంటి వందలమంది ప్రాణాలర్పించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని గత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కానీ, ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమంలో 1200 మందికి పైగా ఉద్యమకారులు ప్రాణాలర్పించారన్నారు. బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు. తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. వందలాది అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేలా అమరవీరుల త్యాగం భవిష్యత్



తరాలకు తెలిపేలా మనందరం సమిష్టి గా కృషి చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర సాధన కోసం అసలు బాసిన అమరుల కుటుంబ సభ్యులను అతిథిచే శాలువాలు కప్పించి సత్కరించారు. రైతులకు మేలు రకం వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను, అక్కడున్న వారిని ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. భూపాలపల్లి లోని కేజీబీవీ, బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్, సెయింట్ పీటర్స్ హై స్కూల్, సన్ వ్యాలీ హై స్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన తెలంగాణ ఉద్యమ గీతాలు సైతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం అతిధుల చేతుల మీదుగా చిన్నారులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. అనంతరం కలెక్టరేట్ ఐడీవోసీ లో ఏర్పాటు చేసిన హై టీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరుమలయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన

**-పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**




**తిరుమలాయపాలెం/జూన్2(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం గ్రామంలో బీటీ రోడ్డు, సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాజారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మద్ది ఉపేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. గోల్ తండా, దమ్మాయిగూడెం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గోపాలపురంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి నల్లమల ప్రతాప్ భార్య చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కొక్కిరేణి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, సీసీ రోడ్డు, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.

# తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు



**పర్వతగిరి/జూన్2(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రం లో మాజీ వైస్ ఎంపీపీ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా, పార్టీ జెండాను మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఎగురా వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు , మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, మాజీ పర్వతగిరి ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ చౌటపల్లి సొసైటీ చైర్మన్ గంధం బాలరాజు,మాజీ దౌలత్ నాగరాజు సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు , మాజీ చింత నెక్కొండ ఉప సర్పంచ్ దేవేందర్ చారి. మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శీనివాస్, మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్ భూక్య రవి. మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగల విజయ. శశిరేఖ. వల్లబ్ దాస్ వెంకన్న. నాగుల బాబు. దబ్బెట నరేష్. . అజయ్. హరీష్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

# సత్తుపల్లి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**సత్తుపల్లి/జూన్2(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణం లోని బీజేపీ పార్టీ అధ్యక్షులు భానోతు విజయ్ , రూరల్ శాలి శివ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా బీజేపీ పార్టీ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు పాల్గొన్నారు. ముందుగా పార్టీ కార్యాలయం లో జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు తో ఆవిష్కరించారు. అనంతరం సత్తుపల్లి రింగ్ సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ సాధన కోసం అసువులు బాసిన అమర వీరులకు నివాళి అర్పించారు. అనంతరం నంబూరి రామలింగేశ్వర రావు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల బలిదానం తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నప్పుడు ధనిక రాష్ట్రం గా ఉందని తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ను అప్పుల కుప్పగా మార్చడం బాధాకరం అని 10సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర న్నీ పరిపాలించిన కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకున్నదని, నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వం సైతం దోపిడీ చేస్తూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ను అప్పుల కుప్పగా మార్చి అభివృద్ధి నీ తెలంగాణ ప్రజలకి అందకుండా చేస్తున్నారు అన్నారు. తెలంగాణ సమగ్రంగా అభివృద్ధి జరిగి నిజమైన న్యాయం జరగాలంటే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో డబల్ ఇంజన్ సర్కార్ రావాలని అప్పుడే తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుంది, రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుంది అన్నారు. అనంతరం అమరవీరులకు ఆ పార్టీ నేతలు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం రెజర్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం గా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ వీరం రాజు, మట్టా ప్రసాద్, గొర్ల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగస్వామి,రహంతుల్లా, పాల సురేందర్ రెడ్డి, మెరుగు శేషగిరి రావు, మంద శివ , కార్తీక్ యాదవ్, మగాసాని ప్రసాద్, చక్కా మధుసూదన్ రావు, సత్యనారాయణ రెడ్డి, సంజీవ్ రెడ్డి, శాలి కృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శోభ రాణి కి చిత్రపటానికి పూలు మాల వేసిన, ఎమ్మెల్యే రాందాస్ నాయక్




తల్లాడ/జూన్2(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం మల్లవరం గ్రామస్తులు ఆంధ్రప్రభ విలేఖరి దాసరి శ్రీను సతీమణి దాసరి శోభారాణి దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సోమవారం హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దాసరి శ్రీను ని వారి కుమార్తెలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర రాజశేఖర్, జర్నలిస్టు వార్త నారపోగు ప్రసాద్, వైరా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ,ఎర్రి కృష్ణారావు, రేగుల శ్రీనివాసరావు ,యూత్ కాంగ్రెస్ నాయకులు,, జర్నలిస్టులు విలేకరులు పాల్గొన్నారు

# అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

**నర్సంపేట/జూన్2(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో స్థూపం వద్ద అమరవీరులకు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు,సబ్బండ వర్గాల ప్రజలు ఉద్యమం చేయడం ద్వారా యూపీఏ ప్రభుత్వం సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, నేడు మళ్ళీ ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇల్లు లేని ప్రతీ కుటుంబానికి 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇల్లు నర్సంపేట నియోజకవర్గంలో 3500 ఇండ్లను మంజూరు చేశామని, 175 కోట్ల రూపాయలు నియోజకవర్గంలో ఇళ్లకు ఖర్చు చేస్తున్నామని,మున్సిపాలిటీ పరిధిలో 500 ఇండ్లు



25 కోట్ల పైచిలుకు రూపాయలు ఖర్చుపెట్టి పేదవారికి ఇండ్లు కట్టించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగులైన యువతీ యువకులతో పాటు రైతులకు సైతం లబ్ధి చేకూరే విధంగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, పట్టణ ఉపాధ్యక్షుడు పంబి వంశి,మాజీ కౌన్సిలర్లు వేముల సాంబయ్య గౌడ్,నియోజకవర్గం యూత్ అద్యక్షుడు తుమ్మల పెల్లి సందీప్, బిట్ల మనోహర్ తదితరుల నాయకులు పాల్గొన్నారు.

# తోలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ పోరాటం వల్లనే తెలంగాణ ఏర్పాటు



**నర్సంపేట/జూన్2(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ సోమవారం జెండా ను నర్సంపేట రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణా తోలి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణా రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. తెలంగాణ ప్రజలు అందరు ఎల్లకాలం కేసిఆర్ త్యాగాలను గుర్తుంచుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు రోజు సందర్భగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరములు,క్లస్టర్ ఇన్చార్జి లు కొమళ్ళ గోపాల్ రెడ్డి,మోతే పద్మ నాభ రెడ్డి,కోడారి రవి,మోటురి రవి,కడారి కుమారస్వామి,బొడిగే శ్రీనివాస్,కందుల రాజి రెడ్డి,మాజీ మండల కో అప్షన్ సభ్యులు ఎండి చాంద్ పాష,మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ వళ్ళల కర్ణకర్,తుత్తురు రమేష్,మండల పార్టీ ఉప అధ్యక్షులు ఆల్లి రవి,మంచిక రాజు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి,గురిజాల గ్రామ పార్టి అధ్యక్షుడు చిన్నపెల్లి నరసింహం,ముత్తోజీపేట గ్రామ పార్టి అధ్యక్షుడు పోషాల లక్ష్మీ నారాయణ,మండల యూత్ నాయకులు సంగెం శ్రీకాంత్,నామాల అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**రాయపర్తి/జూన్2(జర్నలిస్ట్ వార్త):**





మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి కిషన్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రవణ్ కుమార్,రాయపర్తి ఆయుర్వేద హాస్పిటల్ లో డా రవీందర్,సన్నూరు ఆయుర్వేద హాస్పిటల్ లో డా ఉషారాణి,వెటర్నరీ హాస్పిటల్ లో డా శృతి,అమరవీరుల స్థూపం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో చైర్మన్ రామచంద్రారెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ కూచన ప్రకాష్, ఏపీఓ కుమార్, ఆర్ ఐ చంద్రమోహన్, ఏ ఆర్ ఐ సంధ్యారాణి,సర్వేయర్ వీరాస్వామి,ప్రవీణ్,కమల్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్ట రాగమై దయానంద్





**తల్లాడ/జూన్2(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం, బిల్లిపాడు గ్రామం లో నర పోగు ప్రభాకర్ శిరీష, ఇందిరమ్మ ఇల్లును సోమవారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం, కాంగ్రెస్ పార్టీ జక్కంపూడి కిషోర్ ,జక్కంపూడి చంద్రశేఖర్, దీవె ల కృష్ణయ్య, సామినేని రామ అప్పారావు, నార పోగు ప్రసాద్ , వెంకటేశ్వర్లు , నరేష్, కుటుంబరావు, పుల్లయ్య, రామకృష్ణ , శ్రీను ,నాగులు మేరా, నల్లగట్ల శ్రీనివాసరావు, ,అక్బర్, ఎలమర్తి దేవమణి, వెంకటమ్మ, సురేష్, రాధమ్మ, మహిళా కాంగ్రెస్,అనుబంధ సంఘాలు, తెలంగాణ వాదులు కార్యకర్తలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ కూలీలకు తుమ్మల తీపి కబురు

**- పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్ కు 50% రాయితీ.**

**- హార్టికల్చర్ ద్వారా దరఖాస్తు చేయాలన్న మంత్రి**



**సత్తుపల్లి/జూన్2(జర్నలిస్ట్ వార్త):** పామాయిల్ కూలీలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు తీపి కబురు అందించారు.దమ్మపేట మండలానికి చెందిన పామాయిల్ కూలీలు ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. పామాయిల్ గెలలు కోసేందుకు అవసరమైన ఫైబర్ హార్వెస్టర్ గడల కోసం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల స్పందిస్తూ హార్టికల్చర్ శాఖ ద్వారా దరఖాస్తు చేస్తే 50 శాతం రాయితీపై గడలు(పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్) అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పామాయిల్ కూలీలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వేలేరు/జూన్2(జర్నలిస్ట్ వార్త): వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించగా వేలేరు మండల తహసీల్దార్ తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హెచ్ కోమి, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మీ ప్రసన్న, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ సురేష్,జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ఈకార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి చంద్రమౌళి,పశు వైద్య అధికారి రణధీర్ రెడ్డి, డాక్టర్ మేఘన తదితరులు పాల్గొన్నారు.

# వేంసూర్ మండలం ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.





**వేంసూర్/జూన్2(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నంబూరి రామలింగేశ్వర రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 10 సం.ల పాటు కేసీఆర్ కుటుంబ పాలనలోని ప్రభుత్వం దోచుకున్నదని నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం దోపిడీ చేస్తే తెలంగాణ ను అప్పులు కుప్పగా మార్చి అభివృద్ధిని తెలంగాణ ప్రజలకు అందకుండా చేస్తున్నారని, తెలంగాణ సమగ్రంగా అభివృద్ధి జరిగి రాష్ట్ర అవతరణకు నిజమైన న్యాయం జరగాలంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని అన్నారు. అనంతరం గొర్ల ప్రభాకర్ రెడ్డి నేతృత్వం లోని భారతీయ జనతా పార్టీ వేంసూరు మండల శాఖ వేంసూర్ స్టేషన్ కి నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్సై కవితను కలుసుకొని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ని వీరంరాజు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, మాజీ కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్ సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు విజయ్, రూరల్ మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ, మాదిరాజు శ్రీనివాస్, పాలా సురేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు అప్పారావు, కృష్ణ, భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, చీకటి వసంతరావు, కృష్ణయ్య, కిన్నెర మహేష్ తదితరులు పాల్గొన్నారు

# విత్తనాలు వేయకుండా అడ్డుకున్నారు

**-మా భూమిలో ఇతరుల పెత్తనం-పోలీసులకు చెప్పిన చర్యలు శూన్యం**

**-ఆదుకోవాలని పోలీసు కమిషనర్ కు వేడుకోలు**

**పర్వతగిరి/జూన్2(జర్నలిస్ట్ వార్త):** మా భూమిలో విత్తనాలు వేయకుండా అడ్డుకున్నారని పోలీసుల నిర్లక్ష్యం వల్ల మా భూమిలో ఇతరులు పెత్తనం చెలాయిస్తున్నారని ఒక మహిళ ఆవేదన వెలిబుచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళితే... మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన బోలుగొడ్డు స్వరూప తన తండ్రి నల్లపు నారాయణ నుంచి పసుపు కుంకుమల కింద 4.37 ఎకరాల భూమిని పొందింది. పట్టా పాస్ బుక్ చేయించుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కానుగంటి నవీన్ నల్లపు ఉష నల్లపు సౌందర్య, వడ్డే రాణి లు తనపై దాడికి దిగి భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేశారని వాపోయారు. గతంలో తన అన్న నల్లపు సాంబయ్య భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించగా జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడమే కాక ఆ భూమికి జిల్లా ఏడి ల్యాండ్ సర్వే రికార్డ్స్ వారితో కొలిపించి హద్దులు ఏర్పాటు చేయించికోర్టు బెలీఫ్ ద్వారా కబ్జా అప్పజెప్పిందని అన్నారు .అప్పటినుండి తానే భూమిని సాగు చేసుకుంటున్నానని ఆమె అన్నారు . ఈ క్రమంలో గత ఏడాది ఖరీఫ్ సీజన్లో సాగు చేయడానికి గాను భూమిని దునించగా పైన పేర్కొన్న వ్యక్తులు వచ్చి గొడవపడ్డారని, భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించారని దీని పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇంతవరకు అరెస్టు చేయలేదని ఆమె తెలిపారు . గత సంవత్సరం తాను పంట నష్టపోయినట్టు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సీజన్ లో పంట



వేసుకోవడానికి భూమి చదును చేసి విత్తనాలు వేస్తుండగా తన కవులుదారును బెదిరించి అడ్డుకున్నారని, ఈ విషయమై స్థానిక ఎస్సై కి ఫోన్ ద్వారా తెలపడంతో కానిస్టేబుల్ను పంపించారన్నారు వచ్చిన కానిస్టేబుల్ విత్తనాలు వేయకుండా ఆపాలని వారితో చెప్పి వెళ్లిపోగానే మళ్లీ విత్తనాలు వేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో తాను దుక్కులు దున్నుకుందామని ఎస్ఐ ని కలిస్తే నెల రోజులు పాటు ఆగమడంతో ఆగామని, కానీ ఇప్పుడు నాకు కాకుండా ఇతరులకు భూమి చెందేలా పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె వాపోయారు. పోలీసులు ఇచ్చిన హామీని సైతం నెరవేర్చకుండా ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే తనకు న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ కమిషనర్ను వేడుకుంది.

# బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**చెన్నారావుపేట/జూన్2(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ,బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆదేశానుసారం మాజీ శాసనసభ్యులు శ్ర పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకుతెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా .బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి బాల్నే వెంకన్న జాతీయ జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..నీళ్ల,నిధులు, నియామకాలన్న స్పూర్తితో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేసిందని,అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగించారని,ప్రతి ఊరిలో హనుమాన్ ఆలయం ఉన్నట్లే ప్రతి ఇంటికీ కేసీఆర్ పథకాలు అందాయి అని గుర్తు చేశారు.అతి పిన్న వయస్సున్న రాష్ట్రం గత కెసిఆర్ ప్రభుత్వంలో దేశంలో అద్భుతాలు సాధించి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, దీనంతటికీ కేసీఆర్ సుపరిపాలనే కారణమని అన్నారు.గత కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లలో అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారుఈ కార్యక్రమంలో:మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్. నూతన సొసైటీ చైర్మన్ చింతకంది



వంశీ.మండల యూత్ ఇంచార్జ్ కంది కృష్ణ చైతన్య.మండల నాయకులు తుటి శ్రీను.మాజీ సర్పంచ్లు కుండే మల్లయ్య.అనుముల కుమారస్వామి.మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ గఫర్,కుసుమా నరేందర్. కందకట్ల సాంబయ్య,కొండవీటి ప్రదీప్ కుమార్.సొసైటీ డైరెక్టర్లు మహేందర్ రెడ్డి,భానోత్ హరినాయక్ ,విజయరామ రాజు.నామిడ్ల సురేష్.మూడు రమేష్. సాధు నర్సింగరావు,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్,కందికొండ విజయ్.ములుక సాంబయ్య కవి,బుర్ర సుదర్శన్.గుర్రం రవి.దేవ్ సింగ్.భూక్య శ్రీను.బోడ రవి నాయక్.మంద చిన్ను.రమేష్.జంగిలి కిరణ్ సతీష్,ముఖ్య నాయకులు.మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,మాజీ సర్పంచ్లు,మాజీ ఉపసర్పంచ్,మాజీ వార్డ్ మెంబర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ కమిటీ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు,

# స్వరాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి

**- నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**

**రాయపర్తి/జూన్2(జర్నలిస్ట్ వార్త):** స్వరాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి అని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమా%శీ%డ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి అన్నారు.అమరుల త్యాగాలు పలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేడు స్వరాష్ట్ర ఫలాలు పొందుతున్నమని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు పూర్తై పన్నెండో సంవత్సరంలో అడుగుపెడుతోందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అమరవీరుల ఆశయాలు నెరవేరుతాయని,గత ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను విస్మరించిందని అన్నారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉందని అన్నారు.నాడు ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర కలనూ సహకారం చేస్తే పార్టీ కీ నష్టం కలుగుతుందని తెలిసిన ప్రజలందరీ ఆకాంక్షకు తొలి ప్రాధాన్యతనీస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళలనూ సహకారం చేసిందని తెలిపారు.అమరవీరుల ఆశయాలనూ సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జాతోత్ హామ్యా,మండల ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,టీ



కృష్ణమాచార్యులు,ఆకుల సురేందర్ రావు,మాచర్ల ప్రభాకర్,భూక్యా సమ్మయ్య,కుందూరు గోపాల్ రెడ్డి,నంగునూరి అశోక్,రెంటాల గోవర్ధన్, రెడ్డి,చిత్ర మల్లయ్య,ఎండీ ఆఫ్రోజ్,గుగులోత్ శ్రీనివాస్,ఉల్లెంగుల యాదగిరి,మచ్చ నిలయ్య,భగవాన్,ముద్రబోయిన వెంకటేశ్వర్లు,పాల్వంచ కోటేశ్వర్,ఎండీ నయీమ్,ఎండీ ఉస్మాన్, ఐరెడ్డి ఎల్లా రెడ్డి,గారే బిక్షపతి,మచ్చ రమేష్,ఎండీ మహమూద్,తదితరులు పాల్గొన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం
జర్నలిస్ట్ వార్త
RNI NO: TELTEL/2023/87607
తెలుగు దిన పత్రిక



# ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం

## - రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు






**ఖమ్మం/జూన్2(జర్నలిస్ట్ వార్త):**
ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం మని
రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
సోమవారం సాయంత్రం నగరంలోని స్థానిక శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూఖమ్మం నియోజకవర్గం వార్షిక నివేదికను తెలియజేశారు. పోలీస్ కుటుంబంలో నుంచి వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు, మహిళలు, ప్రజల అవసరాల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్యుడిగా వెళ్లి ప్రజలలో కలిసి పోతున్నారని, ప్రభుత్వ పథకాలను ఏ రకంగా అమలు చేస్తే జిల్లా ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆలోచించి మానవతా కోణంతో నిర్ణయాలను జిల్లా కలెక్టర్ తీసుకుంటున్నారని, సంవత్సర కాలంలో ప్రజలలో కలెక్టర్ గా మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు. ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలపై రూపొందించిన నివేదిక ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ప్రజల ఆకాంక్షల మేరకు నూతన పథకాలను మహిళలు, రైతులు, యువకులు కేంద్రంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల నుంచి వచ్చిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు 10 వేల కోట్లతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఒక సంవత్సర కాలంలో రైతులకు 35 వేల కోట్ల పైగా నిధులు నేరుగా అందించామని అన్నారు. నార్లు వేసే కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అవుతాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, ఇతర ఎరువులు రైతులకు సబ్సిడీతో అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కోసం రాష్ట్రంలో సంవత్సరానికి ప్రభుత్వం 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వీటిని సక్రమంగా వినియోగించుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. నిరు పేదలకు ఇచ్చే నిధులు వృథా కావద్దని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తిచేసి రైతులకు నీరు అందిస్తామని, జాతీయ రహదారుల నిర్మాణం ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తామని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు వారి డివిజన్/వార్డు పరిధిలో ప్రభుత్వం ద్వారా ఎవరికి ఎటువంటి లబ్ధి జరిగిందో వివరాలు సేకరించాలని అన్నారు. పేద ప్రజలు మనపై పెట్టుకున్న విశ్వాసం నెలకొల్పేలా మన పాలన సాగాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి అమ్మాయి పుడితే పండగ వాతావరణం ఉండాలనే లక్ష్యంతో మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో గత 12 వారాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులు ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్ళి స్వీట్ బాక్స్ అందించి తల్లిదండ్రులను సన్మానించడం ద్వారా అమ్మాయి పుట్టడం ఒక అదృష్టం అనే భావన వ్యాప్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, క్యాంటీన్ వంటి 4 వేలకు పైగా వ్యాపార యూనిట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన పరికరాలు విక్రయించేందుకు ఖమ్మం మహిళా మార్ట్ ను ఇటీవలే మంత్రి ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం క్రింద 640 మంది పైగా లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నా మని, వీటిలో 300 పైగా మహిళలు ఉన్నారని, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం వల్ల మహిళలు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. యువతకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ రంగంలో ఉన్న 55 వేలకు పైగా ఖాళీలను మొదటి ఏడాది లోనే భర్తీ చేసిందని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం 200 కోట్ల నిధులతో నిర్మాణ పనులు చేపట్టిందని, ప్రస్తుతం మన జిల్లాలో ఖమ్మం ,పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వీటిని నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని, అదేవిధంగా సత్తుపల్లి, వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత స్కూల్స్ త్వరలో టెండర్లు చేపడతామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరిట స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా 32 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పించే పనులు పూర్తి చేశామని అన్నారు. వుయ్ కెన్ లెర్న్ అనే స్కీం క్రింద 60 పాఠశాలల్లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు నేర్పామని, రాబోయే సంవత్సరంలో 200 పాఠశాలలకు దీన్ని విస్తరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రికార్డు స్థాయిలో జిల్లాలో వరి సాగు జరిగిందని, 300 కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు సేకరణ పూర్తి చేశామని, రైతులకు రెండు సీజన్లు కలిపి దాదాపు 150 కోట్లకు పైగా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించామని, ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. లాభదాయక వ్యవసాయం ప్రోత్సహించేందు కు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహిస్తుందని, గత 12 నెలల కాలంలో నూతనంగా దాదాపు 30 వేల ఎకరాల రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు డీడీలు చెల్లించారని కలెక్టర్ తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆధునిక సాగు పద్ధతులపై శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.మహిళల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పేదల ఇంటికి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, గ్యాస్ సిలిండర్ భారం పేదలపై పడకుండా ప్రభుత్వం 500 రూపాయలకే సబ్సిడీతో సరఫరా చేస్తుందని అన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానం మారిపోతుందని, ప్రజలలో ధైర్యం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో ముందస్తుగా 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, రాబోయే రోజుల్లో అర్హులైన అందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూలి ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నా మని అన్నారు. మహిళ ఆర్థికంగా స్థిర పడితే కుటుంబం బాగుపడుతుందని ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతులు, యువత అన్ని వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మా పాప- మా ఇంటి మణి దీపం కార్యక్రమం ద్వారా జిల్లాలో ఆడపిల్ల పుట్టిన తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందించి సన్మానిస్తున్నారని, ఇటువంటి మంచి కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.
జడ్పి సీఈవో దీక్ష రైనా మాట్లాడుతూ ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్ర సాధనకు అనేక పోరాటాలు జరిగాయని, అమరులు వారి ప్రాణాలను త్యాగం చేశారని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత ఐక్యతకు, అభివృద్ధికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. వ్యవసాయం, సాంకేతికత, వైద్యం వంటి అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని అన్నారు. దేశంలోని ప్రతి అభివృద్ధి ప్రమాణాల్లో తెలంగాణ రాష్ట్రం అత్యున్నత స్థానంలో నిలుస్తుందని ఆమె తెలిపారు. అంతకుముందు కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నాణ్యత గల విత్తనాలను పంపిణీ చేశారు. మెప్మా క్రింద 178 మహిళా సంఘాలకు 10 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్ ను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా, డిప్యూటీ సీఈవో నాగపద్మజ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం
# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### -పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే నాగరాజు
### -ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి







**వర్ధన్నపేట/జూన్2(జర్నలిస్ట్ వార్త):** పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం మని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. సోమవారంవర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట మండల, టౌన్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గౌరవ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి తో కలిసి పంపిణీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని, ఒక తోబుట్టువు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారని, గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ.. నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని.. గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని.. కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియచేశారూ మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జెడ్పీ సీఈఓ, డిసివో, హౌసింగ్ పీడీ, ఎమ్మార్వో ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన తల్లాడ మండల బీజేపీ నాయకులు



**తల్లాడ/జూన్2(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ పట్టణం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారంస్థానిక తల్లాడ రింగు రోడ్డు సెంటర్ వాజ్పేయి విగ్రహం దగ్గర జాతీయ జెండాను తల్లాడ మండల బీజేపీ నాయకులు ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించి మిఠాయిలు పంపని చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చల్లా నాగులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు, తెలంగాణ అభివృద్ధి బీజేపీ తో మాత్రమే సాధ్యమవుతుంది అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ నెంబర్ గాదె కృష్ణారావు బీజేపీ సీనియర్ నాయకులు ఆపతి రామారావు ఉద్దగిరి రామారావు మల్లిడు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి పెరికి కిరణ్ మండల నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి తల్లపురెడ్డి భాసివిరెడ్డి సంగీతం సాయిచంద్ చౌడ నాగేశ్వరరావు వేము అశోక్ కటికి నరసింహారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగం ఈనాటి తెలంగాణ



**ధర్మసాగర్/జూన్2(జర్నలిస్ట్ వార్త):** అమరుల త్యాగం ఈనాడు తెలంగాణ అని ధర్మసాగర్ తాసిల్దార్ సదానందం అన్నారు.హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని 19 గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం యువతి యువకులు గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజకీయ నాయకులు సోమవారం జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ ప్రవీణ్ కుమార్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సదానందం మాట్లాడుతూ అనేక పోరాటాలతో తెలంగాణ ఆవిర్భావ జరిగిందని అన్నారు ఎందరో అమరులయ్యారని వారి త్యాగఫలమే ఈరోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజాసంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు గ్రామాల్లో తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు సుఖంగా ఉండడం బాబుకు ఇష్టం లేదు

## ఇంటింటికీ రేషన్ సరఫరా ఎత్తివేతపై కారుమూరి

ఏలూరు,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు సుఖశాంతులతో ఉండటం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విమర్శలు గుప్పించారు. ఇంటికి వెళ్ళి రేషన్ అందించే పద్ధతి తీసేయడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజ్ ది షిప్ ను స్టాక్ ది షిప్ గా మార్చేశారని రేషన్ బియ్యం కోసం వెళ్లి వృద్దురాలు మరణించిన ఘటన తమను తీవ్రంగా కలిచి వేస్తుందన్నారు. ఏడాది కాలంలో ఒక్కరినైనా రేషన్ వ్యాన్ నిర్వాహకులు అక్రమాలకూ పాల్పడ లేదని, ఏజెన్సీ లో రేషన్ బియ్యం కోసం గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మాజీ మంత్రి కారుమూరి పేర్కొన్నారు.అయితే, గెలిచిన వెంటనే ప్రగల్భాలు పలికిన మంత్రులు.. ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు సకాలంలో డబ్బులు ఇవ్వటం లేదని కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు. డోర్ డెలివరీ వ్యాన్లను కొనసాగించాలి, ఆ సిబ్బందికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంక్రాతి, దీపావళి రెండింటిని మరచిపోయిన ప్రజలు.. జూన్ 4న వెన్నుపోటు-దినోత్సవం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు.

# రోజుకు రెండు వందల ఇళ్ల నిర్మాణం

## లే ఔట్లను ఇంజనీర్లు ఖచ్చితంగా పరిశీలించాలి

## అధికారులును ఆదేశించిన మంత్రి కొలుసు పార్థసారధి



అమరావతి,:రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గృహాలను ప్రతీ రోజు రెండు వందలు గృహాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అధికారులును ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మాణం లో ఉన్న గృహాలు, ఇతర అంశాలు పై సోమవారం మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులుతో సుధీర్ఘంగా సమీక్షా నిర్వహించారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్, గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. శివ ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులు పాల్గొన్నారు. గృహనిర్మాణ శాఖకు చెందిన అసిస్టెంట్ ఇంజినీర్లు ప్రతీ రోజు కచ్చితంగా లేఔట్ లను సందర్శించి గృహాలను పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవాలని, ఎక్కడైతే సచివాలయం కు చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు- సహకరించక పోతే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రి సూచించారు. నిర్మాణ సామాగ్రి లబ్ధిదారులకు అందుబాటు-లో ఉంచాలని, నిర్మాణ సామాగ్రిని సమీకరించటానికి అసిస్టెంట్ ఇంజినీర్లు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పూర్తి కానీ గృహాల నిర్మాణాల దగ్గర గృహనిర్మాణ శాఖ సిబ్బందికి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల మధ్య సమన్వయం ఉండాలని, జిల్లా అధికారులు అందరు నిర్మాణాల పురోగతి పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి తెలియచేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న గృహాలను 2026సంవత్సరం మార్చి నాటికి పూర్తి చేయాలని, దానికి అనుగుణంగా అధికారులు సిబ్బంది పనిచేయాలని మంత్రి పార్ధ సారధి ఆదేశించారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న గృహాల పురోగతిని వివరించారు.

----

# కోవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలి

## అధికారులకు కృష్ణబాబు ఆదేశం



అమరావతి,: కొన్ని రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో కొవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలని వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో తక్కువ స్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయని, జ్వరం వంటి రోగ లక్షణాలతో ప్రభుత్వ సర్వజనాసుపత్రులకు వస్తున్న వారికి నియమాల మేరకు కొవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. కొవిడ్ పరీక్షలు చేయడానికి అవసరమయ్యే విటిఎం(వైరల్ ట్రాన్స్‌మిషన్ మీడియా) కిట్లు-, ఆర్ ఎన్ఎ ఎక్స్ట్రాక్షన్ కిట్లు- మరియు ఆర్‌టిపిసిఆర్ కిట్ల లభ్యతపై శ్రీ కృష్ణబాబు వాకబు చేశారు. రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తిపై వెలగపూడిలోని ఏపి సచివాలయంలో ఆయన సోమవారం నాడు సమీక్షించారు. పరిస్థితిని బట్టి కొవిడ్ పరీక్షలు పెంచే దిశగా రోజుకు వెయ్యి మందికి పరీక్షలు చేసేందుకు తగు చర్యల్ని చేపట్టాలని శ్రీ కృష్ణబాబు ఆదేశించారు. పాత జీజీహెచ్ లలో రోజుకు 100 చొప్పున, కొత్త జీజీహెచ్ లలో రోజుకు 50 చొప్పున పరీక్షలు చేసేందుకు అవసరమైన కిట్లు- ఏర్పాటు- చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ మేరకు నెల రోజులకు అవసరమయ్యే కిట్లను ఏర్పాటు- చేయాలని ఆయన ఆదేశించారు. వివిధ జీజీహెచ్ లలో ఉన్న విఆర్‌డియల్ పరీక్షా శాలలు, ఆక్సిజన్ ఎ÷-లాంట్లను అవసరాల మేరకు అందుబాటు-లో ఉండేలా ముందస్తు చర్యల్ని తీసుకోవాలని శ్రీ కృష్ణబాబు సూచించారు. ఈ సమావేశంలో వివిధ రకాల పరీక్షా కిట్లు, పిపిఇ (పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్), మందులు, వెంటిలేటర్లు మరియు ఎన్95 మాస్కుల లభ్యతను సమీక్షించారు. ప్రస్తుతం 2 లక్షలకు పైగా అందుబాటులో ఉన్న పిపిఇ కిట్లు-, 60 వేలకు పైగా అందుబాటులో ఉన్న విటిఎం కిట్లను అవసరాల మేరకు వివిధ జీజీహెచ్ లకు అందజేయాలని ఆయన సూచించారు. వివిధ రాష్ట్రాల్లో కొవిడ్ వ్యాప్తి, రోజువారీ పరీక్షల తీరును నిశితంగా గమనించాలని, రాష్ట్రంలో గత పది రోజులుగా బయటపడ్డ కొవిడ్ కేసుల వైనాన్ని విశ్లేషించాలని ఆయన ఆదేశించారు. సంబంధిత విభాగాలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎటు-వంటి పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుత తరుణంలో జీజీహెచ్ లలో అవసరాల మేరకు కొవిడ్ పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని, పరిస్థితిని బట్టి ఇతర ప్రభుత్వాసుపత్రుల్లో ఈ ఏర్పాటు- చేయాల్సి ఉంటుందని కృష్ణ బాబు తెలిపారు. ఈ సమావేశంలో ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండియన్, ఎపిఎంఎస్ ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ వి.గిరీశ, డిఎంఇ డాక్టర్ నరసింహం, డియస్‌హెచ్ డాక్టర్ ఎ.సిరి, డిపి హెచ్ డాక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

# విశ్వవేదికపై అగ్రగామిగా తెలంగాణ

## అవతరణ దినోత్సవంలో శ్రీధర్ బాబు




కరీంనగర్,**జూన్ 0 2** విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టు-బడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తేల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# తెలిసిన వ్యక్తుల పేర్లతో బురిడీ...

## ఆదమరిస్తే వాట్సప్ గల్లంతు! -ఖాతాలు అధీనంలోకి తెచ్చుకుంటున్న వైనం




**సత్తుపల్లి/జూన్2(జర్నలిస్ట్ వార్త):** ఇది వాట్సప్ లోకం. చాలామంది దానిని చూడకుండా ఎక్కువసేపు ఉండలేరు. అందుకే సైబర్ నేరగాళ్లు దానిపై కన్నేశారు.ఆదమరిస్తే వాట్సప్‌ను కొట్టేస్తున్నారు. అంటే అందులోని ఫోన్ నంబర్లు, ఫొటోలు, వీడియోలు, వృత్తిపరమైన వ్యక్తిగతమైన సమాచారం అంతా చోరీ చేయడం అన్నమాట. వనజ ఒక గృహిణి. ఇటీవల ఆమె పిల్లలు చదువుతున్న విద్యాసంస్థలో పనిచేసే ఉపాధ్యాయురాలి ఫోన్ నంబర్ నుంచి ఒక మెసేజ్ వచ్చింది.నా వాట్సప్ రీ ఇన్‌స్టాల్ చేసుకుంటున్నా పొరపాటున నా నంబర్ బదులు మీది ఇచ్చా కోడ్ మీకు వచ్చింది.. దాన్ని నాకు పంపండి' అన్నది దాని సారాంశం. తెలిసిన వ్యక్తే కదా అన్న ఉద్దేశంతో వనజ తనకు వచ్చిన కోడ్‌ను ఆమెకు పంపారు. అంతే.. వెంటనే వనజ వాట్సప్ పనిచేయడం మానేసింది. ఏమైందో అర్థం కాక ఆమె అయోమయానికి గురయ్యారు. నిపుణులతో మాట్లాడితే వాట్సప్‌ను నేరగాళ్లు వారి అధీనంలోకి తెచ్చుకున్నారని చెప్పారు.

### ఇలా పావులు కదుపుతారు...

సైబర్ నేరగాళ్లు రకరకాల మార్గాల్లో అనేక మంది ఫోన్ నంబర్లు, ఫొటోలు, మెయిల్ ఐడీల వంటి వివరాలు సంపాదిస్తారు. వాటి ద్వారా పావులు కదపడం మొదలు పెడతారు. సమాచారాన్ని తస్కరించేందుకు వారి ఫోన్లో ఆయా వ్యక్తుల వాట్సప్‌ను ఇన్‌స్టాల్ చేసేందుకు ప్రయత్నిస్తారు. వనజకు మెసేజ్ పంపినట్లే ఇతరులకు కూడా మెసేజ్ పంపి కోడ్ కోసం తొందర పెడతారు. కోడ్ పంపితే వనజకు ఎదురైన అనుభవమే వారికీ ఎదురవుతుంది. వాట్సప్ నేరగాడి అధీనంలోకి వెళ్లిపోతుంది.

### గొలుసుకట్టు కథ మొదలు..

ఇదొక గొలుసుకట్టు మోసం. ఒకరి వాట్సప్ అధీనంలోకి తెచ్చుకోగానే నేరగాడు అందులో ఉన్న వారందరికీ మెసేజ్‌లు పంపడం మొదలుపెడతాడు. వాట్సప్ రీయాక్టివేషన్‌లో భాగంగా పొరపాటున తన నంబర్ బదులు మీ ఫోన్ నంబర్ ఇచ్చానని మళ్లీ పాత కథే చెబుతాడు. వచ్చిన కోడ్‌ను తనకు పంపమని అడుగుతాడు. అడుగుతున్నది తెలిసిన వ్యక్తి, ఫోన్ నంబర్ కూడా తెలిసిన వారిదే కాబట్టి సాధారణంగా ఎవరికీ అనుమానం రాదు. వచ్చిన కోడ్‌ను పంపుతారు. దాంతో వారి వాట్సప్‌లో డేటా మొత్తం చోరీ చేసి వాటి ద్వారా మరింత మందిని బోల్తా కొట్టిస్తాడు. డేటాను అడ్డం పెట్టుకొని బెదిరిస్తాడు. మోసాలకు దిగుతాడు.

### అత్యవసరంగా డబ్బు అవసరం పడిందనీ అడగవచ్చు...

ఒకసారి మన వాట్సప్ మరో వ్యక్తి అధీనంలోకి వెళితే అందులోని సమాచారంతో సైబర్ నేరగాళ్లు ఎంతకైనా తెగించవచ్చు. మనమే అడిగినట్లుగా అత్యవసరంగా డబ్బు అవసరం పడిందని మెసేజ్‌లు పెట్టవచ్చు. అడుగుతున్నది తెలిసిన వ్యక్తే కదా అని చాలామంది డబ్బు పంపే అవకాశం ఉంది. అలానే మన వాట్సప్‌లో బ్యాంకు ఖాతాకు సంబంధించిన వివరాలు ఉంటే అందులో ఉన్న డబ్బంతా కొట్టేయవచ్చు. చాలామంది ఎవరైనా మిత్రులు, బంధువులు షాపింగ్‌కు వెళ్లినప్పుడు తమ క్రెడిట్‌కార్డును ఫొటో తీసి వారికి పంపుతారు. దాని ద్వారా వారు చెల్లింపులు జరుపుతారు. ఇలా వాట్సప్‌లో ఉన్న క్రెడిట్‌కార్డు ఫొటో నేరగాళ్లకు చిక్కితే దాన్ని దుర్వినియోగం చేస్తారు. ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో పెడతామని బెదిరింపులకు దిగవచ్చు.

### ఎలా బయటపడాలంటే...

అసలు ఎవరూ కూడా మరో వ్యక్తి నంబర్‌తో వాట్సప్‌ను రీయాక్టివేట్ చేసుకోరు. ఒకవేళ అలా ఎవరైనా చేసినట్లు చెబితే దాన్ని అనుమానించాలి. మళ్లీ అసలు నంబర్ ద్వారా రీయాక్టివేట్ చేసుకోవాలని చెప్పాలి. "ఒకవేళ పొరపాటున కోడ్ పంపడం వల్ల వాట్సప్ నేరగాడి అధీనంలోకి వెళితే అసలు వ్యక్తి వాట్సప్ పనిచేయడం ఆగిపోతుంది. అటువంటప్పుడు తెలిసిన వ్యక్తులకు ఫోన్ చేసి, వారి ఫోన్లలో తన పేరుమీద ఉన్న వాట్సప్ ఖాతా తెరిచి, దాన్ని 'రిపోర్ట్' చేయమని చెప్పాలి" అని సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు పాటిబండ్ల ప్రసాద్ సూచించారు. ఎక్కువ మంది రిపోర్ట్ అని కొట్టగానే వాట్సప్ ఆటోమెటిక్‌గా 24 గంటలపాటు ఆ ఖాతాను బ్లాక్ చేస్తుందని, తర్వాత అసలు వ్యక్తి మళ్లీ తన నంబర్ ద్వారా వాట్సప్ రీయాక్టివేట్ చేసుకోవచ్చని ఆయన వివరించారు.

# బిల్లుపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**తల్లాడ/జూన్2(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేసి బిల్లుపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఇళ్లను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ శంకుస్థాపన చేశారు . ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ మీరందరూ త్వరగా ఇల్లు కట్టుకోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం మాటలే చెప్పింది గాని చేతుల్లో ఏ పని చేయలేదు. ఒకసారి కాంగ్రెస్ పార్టీ మాట చెప్తే ఆ మాట నిలబెట్టుకుంటుంది.ఇవాళ ఇందిరమ్మ ఇళ్లయితేనేమి కొత్త రేషన్ కార్డులు అయితేనేమి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అయితేనేమి నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం అయితేనేమి, ఫ్రీ బస్సు అయితేనేమి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రైతు రుణమాఫీ, సన్న ఒడ్లు కు బోనస్ ఇలాంటి అనేకమైన కార్యక్రమాలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరియు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల యొక్క ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ చెప్పడం జరిగింది. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతి ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని ప్రతిపక్ష పార్టీ వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఇంతటి మహోన్నతమైన కార్యక్రమాలను చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద టిఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని వాళ్లకి స్ట్రాంగ్ వారిని ఇచ్చిన ఎమ్మెల్యే రాగమయి . ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నోట్ బుక్స్ ను అందజేయడం జరిగింది. ఇంతటి కార్యక్రమాన్ని నిర్వహించిన జక్కంపూడి కిషోర్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ . మరియు ఈ సమావేశంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, దుండేటి వీరారెడ్డి, దీవె ల కృష్ణయ్య, జక్కంపూడి చంద్రశేఖర్, సామినేని రామ్ అప్పారావు, సామినేని రాణి, రాయల రాము, తూమ్ వీరభద్రరావు, దిరిశాల సత్యనారాయణ, దిరిశాల వెంకట్రామయ్య, గోవింద శీను, భూక్య అంజి, రేగుల శ్రీనివాసరావు, బాలశౌరి, శరత్ బాబు, శ్రీను, జక్కంపూడి రమేష్, ఉన్నత అధికారులు హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్, బిల్లు పాడు గ్రామ, కోటయ్య, లాజరు ,పుల్లయ్య, రాంబాబు, మహిళలు అధిక సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు యూనియన్ ఐడి కార్డులు

# తుంబురు దయాకర్ రెడ్డి చేతుల నుండి అందించారు



**ఖమ్మం/జూన్2(జర్నలిస్ట్ వార్త):** ఐ ఎన్ టీ యు సి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన యూనియన్ గుర్తింపు కార్డులను పొంగులేటి క్యాంపు ఆఫీస్ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ఆటో డ్రైవర్లు నగర పోలీసులకు సహకరించాలని పార్కింగ్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆటో డ్రైవర్లు ఐక్యత , భద్రత కల్పించడంలో ముందుండాలని ఐఎన్టీయూసీ ద్వారా ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు అందజేయడం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సైదులు, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి సిద్దల నగేష్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మధు గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు గయాజ్ పాషా, మెహారాజుద్దీన్, నగర ప్రధాన కార్యదర్శి ఏ ప్రభాకర్ , నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట్ నాయుడు, రఘునాథపాలెం మండల అధ్యక్షులు బానోత్ రమేష్ నాయక్, కామేపల్లి మండల అధ్యక్షులు వేణు గౌడ్, బోనకల్లు మండల అధ్యక్షుడు రాజేష్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి వేణు , మౌలాలి, లక్ష్మయ్య, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీరమల్లు ట్రైలర్ కోసం ఆత్రుత



పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు కోసం ఫ్యాన్స్ ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అనేక వాయిదాల తర్వాత జూన్ 12న మూవీ రిలీజ్ చేస్తున్నారు. కానీ ఇంకా ప్రమోషన్లు స్టార్ట్ చేయలేదు. ట్రైలర్ విడుదల కోసం ఫ్యాన్స్ నుంచి ఒత్తిడి వస్తోంది. ఇంకా పది రోజులే ఉంది.. ఇంకెప్పుడు రిలీజ్ చేస్తారంటూ ఫ్యాన్స్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిర్మాత ఏఎం రత్నం ట్రైలర్ రిలీజ్ డేట్ మీద క్లారిటీ- ఇచ్చారు. ఫ్యాన్స్ ఆవేదన నాకు తెలుసు. వారు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. కానీ సెకండ్ హాఫ్ లో సీజీ వర్క్ చాలా పెండింగ్ ఉంది. ఆ పనులు స్పీడ్ గా సాగుతున్నాయి. అతి త్వరలోనే వాటిని కంప్లీట్ చేసి రిలీజ్ చేస్తాం అన్నారు ఆ పనులన్నింటినీ దృష్టిలో పెట్టుకునే సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించాం. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు టైమ్ పడుతుంది' అంటూ నిర్మాత చెప్పారు. చూస్తుంటే రెండు మూడు రోజుల్లో ట్రైలర్ రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. పవన్ కల్యాణ్ కూడా ప్రమోషన్లలో పాల్గొనేందుకు డేట్స్ కేటాయించాడంట. రెండు కీలక ఇంటర్వ్యూలు, మూడు భారీ ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమా కోసం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నారని టాక్.

# కాలానుగుణంగా నటులు మారాల్సిందే



**నటి విద్యాబాలన్**

బాలీవుడ్ నటి విద్యా బాలన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన అభినయంతో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటూ వస్తున్నది. హిందీతో పాటు- బెంగాలీ, మలయాళం, తమిళ భాషల్లోనూ తన ప్రతిభను చాటిన ఆమె.. 2019లో తెలుగు సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'జటాధర' అనే సినిమాలో ఓ ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. విద్యా బాలన్ తన అభిప్రాయాలను కూడా నిర్భయంగా వ్యక్తపరుస్తూ వస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో మార్పులు అనివార్యమని, కాలానుగుణంగా నటీనటులూ మారాలని ఆమె సూచించారు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలను బట్టి తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుంటూ ఉండాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పుడే వారు దీర్ఘకాలం పరిశ్రమలో కొనసాగగలరని.. లేకపోతే అభిమానులకు దూరవుతారని.. ఫేడవుట్ అవుతారని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, చిన్నతనంలో తాను చాలా అల్లరి చేసేవాడినని, రాత్రిళ్లు మేలుకొని ఉండటం తన అలవాటని, ఆ అలవాటు-ను విడిచిపెట్టడం పెద్ద సవాలుగా మారిందని చెప్పారు. సినిమాలు తన జీవితంలో కీలకపాత్ర పోషించాయని, అవే తనను పూర్తిగా మార్చేశాయని వెల్లడించారు. పెళ్లి తర్వాత కూడా సినిమాలలో కొనసాగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. విద్యా బాలన్ చివరిసారిగా భూల్ భూలైయా 3 మూవీలో కనిపించారు.



# ఖరీదైన వస్తువులకు నేను దూరం : మృణాల్

మనకు తెలిసి సెలబ్రిటీల లైఫ్ అంటే లగ్జరీ గుర్తుకు వస్తుంది. వారు మాములుగా చిన్న చిన్న బ్రాండ్స్ వాడారు. అన్ని బ్రాండెడ్ వస్తువులనే ఎక్కువగా వాడుతుంటారు. కాస్ట్లీ వాచ్‌లు, కారులు, బట్టలు ఇలా ప్రతి ఒక్కటి లక్షల్లోనే ఉంటాయి. ఆ మధ్య త్రిష ఈవెంట్లకు రెండు లక్షల డ్రెస్ వేసుకొచ్చింది. అయితే మృణాల్ మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుందట.. 'సీతారామం' సినిమా ద్వారా పరిచయమైన ఈ హీరోయిన్ ఆ తర్వాత 'హాయ్ నాన్న' చిత్రంతో మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం పాత్రలకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలు ఎంచుకుంటూ దూసుకుపోతుంది. అయితే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకి డ్రస్సుల పైన ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం ఇష్టం ఉండదని.. ఇప్పటివరకు కొన్ని నా ఖరీదైన డ్రెస్ కేవలం 2000 అని చెప్పుకొచ్చింది. ఇద్దంతా నమ్మశక్యంగా లేదు కదా.. ఎందుకంటే ఈ మధ్య కాలంలో నార్మల్ పీపులే వేలకు వేల డ్రేస్‌లు వేసుకుంటున్నారు. ఒక స్టార్ హీరోయిన్ అయి ఉండి ఇలా మాట్లాడటం చూసి.. 'ఈ హీరోయిన్ ఇంత పొదుపరిలా ఉంది' అని కామెంట్ లో పెడుతున్నారు అభిమానులు. కొంతమంది మాత్రం మృణాల్ చెప్పింది నిజమే అని.. తను డబ్బు విలువ తెలిసి ప్రవర్తిస్తుందని అభినందిస్తున్నారు.



# రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలపై రచ్చ వద్దు

### సోషల్ మీడియా ప్రచారాలపై నటుడు అలీ

తెలుగు సినిమా పరిశ్రమలో సీనియర్ నటుడిగా, కామెడీ కింగ్‌గా పేరొందిన రాజేంద్ర ప్రసాద్ ఇటీవల దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకల్లో కమెడియన్ అలీపై అనుచిత వ్యాఖ్యలు చేసి వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజేంద్ర ప్రసాద్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ఈ వివాదంపై కమెడియన్ అలీ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు, రాజేంద్ర ప్రసాద్‌ను సమర్థిస్తూ మీడియాను ఉద్దేశించి కీలక సందేశం ఇచ్చారు. రాజేంద్ర ప్రసాద్ గారికి మాట తూలింది. సరదాగా అన్నారు, దీన్ని తీసుకుని మీడియా మిత్రులు వైరల్ చేస్తున్నారు. ఆయన మంచి ఆర్టిస్ట్, ఆయన దుఃఖంలో ఉన్నారు. ఇటీవలి కాలంలో ఆయనకు అమ్మ లాంటి కూతురు చనిపోయింది. అందుకోసం ఆయన కావాలని చెప్పింది కాదు. కావాలని ఈ విషయంలో రచ్చ చేయకండి, ఆయన పెద్దాయన అని అన్నారు. అలీ ఈ స్పందనలో రాజేంద్ర ప్రసాద్‌ను సమర్థిస్తూ, ఆయన వ్యాఖ్యలు సరదాగా చేసినవేనని, దాన్ని అతిగా పెద్దది చేయొద్దని మీడియాను కోరారు.



# రెండు భారీ టార్గెట్స్ తో శర్వానంద్..!

యువ హీరో శర్వానంద్ మనమే తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చి ఈసారి ఒకేసారి రెండు భారీ సినిమాలతో రాబోతున్నాడు. అందులో ఒకటి మళ్లీ తన మార్క్ ఎంటర్టైనర్ ప్రాజెక్ట్ తో వస్తుండగా మరొకటి మాస్ ఎంటర్టైనర్ తో వస్తున్నాడు శర్వానంద్. శర్వానంద్ హీరోగా శ్రీవిష్ణుతో సామజవరగమన తో హిట్ అందుకున్న డైరెక్టర్ రామ్ అబ్బరాజు డైరెక్షన్ లో వస్తున్న సినిమా నారి నారి నడుమ మురారి. ఈ సినిమాలో శర్వానంద్ సరసన సంయుక్త మీనన్, సాక్షి వైద్యలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ సాంగ్ ఆడియన్స్ ని అలరించింది. ఇక దీనితో పాటు శర్వానంద్ సంపత్ నంది కాంబినేషన్ లో భోగి అనే సినిమా వస్తుంది. ఈ సినిమా మాస్ యాక్షన్ మూవీగా రాబోతుంది. సంపత్ నంది ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ చేస్తున్న ప్రాజెక్ట్ కాబట్టి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. ఈమధ్యనే రిలీజైన భోగి ఫస్ట్ గ్లింప్స్ తోనే అదుర్స్ అనిపించారు. శర్వానంద్ ఈ రెండు సినిమాల మీద పూర్తిగా ఫోకస్ పెట్టాడని తెలుస్తుంది. యువ హీరోలంతా కూడా హిట్లు సూపర్ హిట్లతో 100 కోట్లు కూడా కొట్టేస్తున్న ఈ టైం లో సినిమాలు సక్సెస్ చేసుకోలేక వెనకపడ్డాడు శర్వానంద్. అందుకే రాబోతున్న సినిమాల విషయంలో మరింత జాగ్రత్త వహిస్తున్నాడని తెలుస్తుంది. రామ్ అబ్బరాజు ఆల్రెడీ హిట్ కొట్టి ఆడియన్స్ పల్స్ పట్టేశాడు కాబట్టి అతనితో చేస్తున్న నారి నారి నడుమ మురారి సినిమా ఆడియన్స్ కి మంచి ఎంటర్టైన్మెంట్ అందించేలా ఉంటుందని చెప్పొచ్చు. మరోపక్క సంపత్ నంది సినిమా కూడా పవర్ ఫుల్ టైటిల్ మంచి నేపథ్యంతో రాబోతుందని తెలుస్తుంది. సో ఈ రెండు సినిమాలతో శర్వానంద్ మంచి కంబ్యాక్ ఇచ్చే అవకాశం ఉంది. నారి నారి నడుమ మురారి ఫ్యామిలీస్ మెచ్చేలా ఉంటుందని తెలుస్తుండగా సంపత్ నంది తో చేస్తున్న భోగి మాత్రం మాస్ మసాలా బొమ్మగా వస్తుంది. మరి శర్వానంద్ లోని మాస్ ని సంపత్ నంది ఎలా వాడుకున్నాడు అన్నది సినిమా వస్తేనే చెప్పగలం. ఈ రెండిటితో పాటు శర్వానంద్ ఒక రైడర్ బ్యాక్ డ్రాప్ మూవీ కూడా చేస్తున్నాడని తెలిసిందే.

# కమల్ క్షమాపణలు చెప్పేవరకు థగ్‌లైఫ్ ఆపాల్సిందే

### కర్ణాటక ఫిలిం బాడీ హెచ్చరికలు




కమల్ హాసన్ తన కొత్త సినిమా థగ్ లైఫ్ కర్ణాటకలో విడుదల కష్టంగానే ఉంది. ఆయన క్షమాపణ చెబితే తప్ప విడుదలకు అంగీకరించమని అక్కడి సినీ వర్గాలు హెచ్చరించాయి. కన్నడ తమిళం నుంచి పుట్టిందని కామెంట్స్ చేయడం వివాదానికి కారణమైంది. కర్ణాటకలోని ప్రజలు, పలు సంఘాలు కమల్ హాసన్ తీరును తప్పుపట్టాయి. ఆయన సినిమా విడుదలకు అనుమతించబోమని హెచ్చరించాయి. కమల్ హాసన్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పకుంటే, ఆయన సినిమా థగ్ లైఫ్‌ని రాష్ట్రంలో విడుదలకు అనుమతించ బోమని కర్ణాటక ఫిలిం బాడీ హెచ్చరించింది. ఆయన క్షమాపణ చెప్పకపోతే, థగ్ లైఫ్ కర్ణాటకను నడవదు. ఇది ఇండస్ట్రీ గురించి కాదు, ఇది రాష్ట్రం గురించి. రాజకీయ పార్టీలు కూడా వ్యతిరేకిస్తున్నాయి, కన్నడ అనుకూల సంస్థలు ఆయన స్పందించాల్సిందేనని స్పష్టం చేస్తున్నాయి. ఆయన క్షమాపణ లేకుండా సినిమా విడుదల కష్టం. మా ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ కమల్ హాసన్ సినిమాను ప్రదర్శించేందుకు సిద్ధంగా లేరు. ఈ సినిమా ఇక్కడ ఎలా విడుదల అవుతుందని కర్ణాటక ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఎం. నరసింహలు అన్నారు. కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు కన్నడ నాట తీవ్ర వివాదంగా మారాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు- బీజేపీ నేతలు కూడా కమల్ హాసన్ తీరును తప్పుపడుతున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ.. కన్నడకు సుదీర్ఘ చరిత్ర ఉందని, అది కమల్ హాసన్‌కి తెలియదని అన్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ బీవై విజయేంద్ర క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మరోవైపు, తనకు క్షమాపణ చెప్పే ఆలోచన లేదని కమల్ హాసన్ స్పష్టం చేశారు. తాను తప్పు చేశానని అనుకుంటేనే క్షమాపణలు చెబుతానని చెప్పారు.

## సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా'

# రిలీజ్ డేట్ ఫిక్స్

'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' సినిమాలతో స్టార్ బాయ్ ఇమేజ్‌ని సొంతం చేసుకున్న సిద్ధు జొన్నలగడ్డ చేస్తున్న తాజా చిత్రం 'తెలుసు కదా'. రొమాంటిక్ లవ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహిస్తున్నారు. ఇన్నాళ్లు కాస్ట్యూమ్ డిజైనర్‌గా వ్యవహరించిన నీరజ కోన తొలిసారి మెగా ఫోన్ పడుతూ ఈ మూవీ ద్వారా డైరెక్టర్‌గా మారారు. అయితే, గత కొన్ని రోజులుగా ఈ చిత్రం రిలీజ్ డేట్ కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు మేకర్స్ తాజాగా క్లారిటీ ఇచ్చేశారు. ఈ మూవీని దీపావళి కానుకగా అక్టోబర్ 17న విడుదల చేస్తున్నామంటూ అధికారికంగా ప్రకటించారు. రొమాంటిక్ లవ్ స్టోరీగా రూపొందుతున్న ఈ సినిమా కోసం విడుదల చేసిన ప్రమోషనల్ వీడియో ఆకట్టుకుంటోంది. ఇక, ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సిద్ధుకు, ఆశించిన స్థాయిలో మూవీ ప్రేక్షకులను ఆకట్టుకోకపోవడంతో నిరాశే ఎదురైంది. దీంతో మళ్లీ ట్రాక్‌లోకి రావాలనే ప్లాన్‌లో ఉన్నారు. ఇందులో భాగంగానే ఈ రొమాంటిక్ లవ్ డ్రామా చేస్తున్నారు. రాశీఖన్నా, శ్రీనిధిశెట్టి కథానాయికలుగా చేస్తున్న ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

